ఆఖరిదశ పోటీకి అవుదామా అడ్వాన్స్!

జేఈఈ మెయిన్స్ ముగిసింది. అడ్వాన్స్‌డ్ పరీక్ష సమీపిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో సీటు తెచ్చుకోవాలంటే గట్టి పోటీని ఎదుర్కోవాల్సిందే. అయితే ఏ సబ్జెక్టులో వేటికి ప్రాధాన్యం ఇవ్వాలి? ఎన్ని మార్కులు తెచ్చుకుంటే సీటుకు ఆస్కారం ఉంటుంది? ఇవి తెలుసుకుంటే మెరుగైన దిశగా సన్నద్ధతను సాగించవచ్చు!

ఈ ఏడాది జేఈఈ మెయిన్ ప్రశ్నపత్రాలు (ఆఫ్‌లైన్, ఆన్‌లైన్) రెండూ అనుకున్నంత తేలికగా ఏమీ రాలేదు. అయితే మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో కొన్ని ప్రశ్నలు కొద్దిగా నిడివితో ఉండటం, న్యూమరికల్ కాలిక్యులేషన్స్ ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది సమయ నిర్వహణ విషయంలో కొంత తికమకకు గురయ్యారు. ఎక్కువమంది విద్యార్థులు ముఖ్యంగా ఆఫ్‌లైన్ పేపర్ విషయంలో తాము అనుకున్నంత స్థాయిలో రాణించలేకపోయారు. ఈ ప్రభావంతో ఈ ఏడాది జేఈఈ మెయిన్ కటాఫ్ మార్కులు గత ఏడాదితో పోలిస్తే కాస్త తగ్గాయి.

ఎం. ఉమాశంకర్
శ్రీచైతన్య విద్యాసంస్థలు

ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించిన విద్యార్థుల దృష్టి అంతా మే 20న జరగబోయే అడ్వాన్స్‌డ్ పరీక్షపైనే ఉంది. ఈ పరీక్ష పేపర్-1 ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12గం. వరకూ, పేపర్-2 మధ్యాహ్నం 2గం. నుంచి సాయంత్రం 5గం. వరకూ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారన్న విషయం తెలిసిందే. మొదటిసారిగా ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించబోతున్నారు.

ఈసారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను ఐఐటీ-కాన్పూర్ వారు నిర్వహిస్తున్నారు. 2004, 2011ల్లోనూ ఈ సంస్థే నిర్వహించింది. ఇప్పటికే www.jeeadv.ac.in లో ఐఐటీ కాన్పూర్ విద్యార్థుల సౌలభ్యం కోసం, వారి సందేహ నివృత్తికీ, సాధనకూ 6 మాక్ టెస్ట్‌లను ఉంచింది. ఆన్‌లైన్ పరీక్ష విధివిధానాలతో కూడిన వీడియోను కూడా ఉంచింది. పరీక్షకు సన్నద్ధమయ్యే ప్రతి ఒక్కరూ ఒకసారి ఆ వీడియోను చూడటం ద్వారా తమకు వచ్చే సందేహాలను చాలావరకూ నివృత్తి చేసుకోవచ్చు.

ఈ పరీక్ష ఇప్పటివరకూ నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆఫ్‌లైన్ పరీక్ష మాదిరిగానే ఉంటుందన్నది వాస్తవం. ఇప్పటికే పలు రకాల టెస్టులు సాధన చేసిన విద్యార్థులకు ఏమంత ప్రత్యేకంగా ఉండకపోవచ్చు.

సబ్జెక్టులవారీగా ప్రాధాన్యం?

■ మ్యాథ్స్‌లో ఆల్జీబ్రా, కాల్‌క్యులస్‌లకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ.. టూ డైమెన్షనల్ జామెట్రీ, వెక్టార్స్, త్రీ డైమెన్షనల్ జామెట్రీల్లో అప్లికేషన్ ఓరియెంటెడ్ ప్రాబ్లమ్స్‌ను ఎక్కువగా చూసుకోవాలి.

■ ఫిజిక్స్‌లో మెకానిక్స్, ఎలక్ట్రిసిటీలకు ప్రాధాన్యమిస్తూనే మోడరన్ ఫిజిక్స్, థర్మోడైనమిక్స్, ఆప్టిక్స్‌ల్లోని ముఖ్యాంశాలపై పూర్తిస్థాయిలో సన్నద్ధమవ్వాలి.

■ కెమిస్ట్రీలో ఫిజికల్, ఆర్గానిక్‌లతోపాటు ఇనార్గానిక్ ప్రామాణిక సమాచారంపై పట్టు సాధించాలి.

■ 2004, 2011ల్లో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పేపర్లలో ఎక్కువ శాతం, సంక్లిష్టమైన ప్రశ్నలు ఈ అధ్యాయాల నుంచే అడిగారు.

■ ఈ సమయంలో విద్యార్థి కొత్తగా ఏం సాధన చేయకుండా పై అధ్యాయాల్లో మిక్స్‌డ్ కాన్సెప్టులు, కాంప్లెక్స్ ఓరియెంటెడ్ ప్రాబ్లమ్స్ ఎక్కువ సాధన చేయడం మంచిది.

■ ఏదైనా సెక్షన్‌లో రుణాత్మక మార్కులు లేకపోతే దానినుంచి ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రాధాన్యమివ్వండి.

■ ప్రశ్నపత్రానికి సంబంధించి నియమనిబంధనలను పూర్తిగా చదివి, ఆ తరువాతే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ప్రారంభించాలి.

■ జేఈఈ అడ్వాన్స్‌డ్ పేపర్-1, 2 రెండింటిలోనూ రెండేళ్ల ఇంటర్మీడియట్ సిలబస్‌లోని అంశాలన్నింటిపై ప్రశ్నలను ఇవ్వాల్సిన అవసరం లేదు. కానీ అడిగే ప్రతి ప్రశ్నా మిక్స్‌డ్, డబుల్ కాన్సెప్ట్స్ ఓరియంటేషన్‌తో ఉంటాయనే విషయం మర్చిపోవద్దు.

ఉదాహరణకు.. మ్యాథ్స్‌లో కంటిన్యుటీ, డిఫరెన్సియేషన్, ఇంటిగ్రేషన్‌లోని కాన్సెప్టులతో ముడిపడిన కాంప్లెక్స్ ప్రాబ్లమ్స్ లాంటివి అడుగుతారు. అలాగే ఫిజిక్స్ గ్రావిటేషన్, అప్లికేషన్స్‌తో కూడిన ఎలక్ట్రిసిటీ, ఎస్‌హెచ్‌ఎం ప్రిన్సిపుల్స్ ఆధారంతో చేసే వేవ్ మోషన్ లాంటివన్నమాట. ఇక కెమిస్ట్రీలో అయితే ముఖ్యంగా ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఇలాంటి ఒకే కాన్సెప్టు అప్లికేషన్ ప్రాబ్లమ్స్‌ను అడగవచ్చు.

■ డైరెక్ట్ ఫార్ములా బేస్‌డ్ ప్రశ్నల సంఖ్య చాలా తక్కువగానే ఉంటుంది. ఒకవేళ అలాంటి ప్రశ్నలు వస్తే వాటికి తప్పు లేకుండా సమాధానం ఇవ్వాలి.

ఈసారి అర్హత ఎలా?

■ జేఈఈ అడ్వాన్స్‌డ్ 2018 అర్హత సాధించాలంటే విద్యార్థులు కేటగిరీలవారీగా కటాఫ్ మార్కులను తెచ్చుకోవాలి.

ఆల్ ఇండియా కామన్ ర్యాంకు లిస్ట్ (సీఆర్ఎల్) 2018 అర్హత మార్కులు కేటగిరీల వారీగా

ర్యాంక్స్ లిస్ట్	ప్రతి సబ్జెక్టులో కనీస మార్కుల శాతం	మూడు సబ్జెక్టుల్లో కలిపి కనీస మార్కుల శాతం
సీఆర్ఎల్ జనరల్ కేటగిరీ	10	35
ఓబీసీ-ఎన్‌సీఎల్	9	31.5
ఎస్‌సీ	5	17.5
ఎస్‌టీ	5	17.5
సీఆర్ఎల్-పీడబ్ల్యూడీ	5	17.5
ఓబీసీ-ఎన్‌సీఎల్-పీడబ్ల్యూడీ	5	17.5
ఎస్‌సీ- పీడబ్ల్యూడీ	5	17.5
ఎస్‌టీ- పీడబ్ల్యూడీ	5	17.5
ప్రిపరేటరీ కోర్స్ ర్యాంకు లిస్ట్	2.5	8.75

ముఖ్య తేదీలు

■ **జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష తేదీ:** మే 20

■ **ఫలితాల ప్రకటన:** జూన్ 10.

పరీక్ష ఊహా నమూనా

జేఈఈ అడ్వాన్స్‌డ్ వెబ్‌సైట్‌లో ఉంచిన ఆరు మాదిరి పరీక్షలను పరిశీలిస్తే అందులో ఈ నమూనా ప్రశ్నపత్రానికి ఒక ప్రత్యేకత ఉంది.

విభాగం	ప్రశ్న అడిగిన విధానం	+మార్కులు	−మార్కులు	ప్రశ్నలు	మొత్తం మార్కులు
సెక్షన్-1	ఇంటిజర్ టైప్ ప్రశ్నలు	4	0	8	32
సెక్షన్-2	ఒకటికంటే ఎక్కువ సమాధానం గల ప్రశ్నలు	4	-2	8	32
సెక్షన్-3	రెండు పేరాగ్రాఫ్‌లు ఒక్కోదాంట్లో 2 ప్రశ్నలు, ఒక్కోదానికి ఒకటి కంటే ఎక్కువ సమాధానం గలవి	4	-2	4	16

అంటే.. ఆన్‌లైన్‌లో నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2018 పేపర్-1ను మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల నుంచి ఒక్కోదాంట్లో 20 ప్రశ్నలు, ఒక్కో సబ్జెక్టుకు 80 మార్కుల చొప్పున మొత్తం 240 మార్కులకూ, పేపర్-2ను కూడా 240 మార్కులకూ నిర్వహించవచ్చని అంచనా. గతంలో ప్రశ్నలకు ఇచ్చిన రుణాత్మక మార్కుల కంటే ఎక్కువ రుణాత్మక మార్కులు ఉండటాన్నీ గమనించవచ్చు. సెక్షన్-2, 3 రెండింటిలోనూ ఒకటి కంటే ఎక్కువ సమాధానం గల ప్రశ్నలను ఇవ్వడం గమనించవచ్చు. ఇచ్చిన అన్ని మాక్ టెస్ట్‌ల్లో ఈ టెస్ట్‌కు మాత్రమే ఈ ప్రత్యేకతలున్నాయి. కాబట్టి ఈ తరహా నమూనా ప్రశ్నపత్రాన్ని జేఈఈ అడ్వాన్స్‌డ్ 2018లో ఊహించవచ్చు.

Warm up అంటే?

ఉపన్యాసాలంటే తొందరగా ఎవరూ ఇష్టపడరు. అయితే కొందరు మాట్లాడటం మొదలుపెట్టాక వినేవారికి దానంతటదే ఆసక్తి పెరుగుతుంది. దాన్ని చెప్పడానికి ఇంగ్లిష్‌లో ఒక వ్యక్తీకరణ ఉంది. ఏమిటది? తెలుసుకుందాం!

English Language Skills

Anand: You had been to the conference yesterday. Could you fill me in with the details? I could not attend it because of some problems at home (నిన్న నువ్వు సమావేశానికి వెళ్లావు కదా. నాకు దాని వివరాలు చెప్తావా? ఇంట్లో ఏదో సమస్యల వల్ల నిన్న నేను హాజరు కాలేకపోయాను)

Sankar: Nothing very remarkable. But the chairman's speech was very impressive. Neither did he talk at length, nor, at the same time, he did not hold back any information. Everyone was impressed by his speech (అంత చెప్పుకోదగిందేమీ లేదు. కానీ మన చైర్మన్ ఉపన్యాసం మాత్రం ప్రభావం కలిగించింది. ఎక్కువ సేపు సాగదీయలేదు. అలాగే ఏ అంశాన్నీ విడిచిపెట్టలేదు. ప్రతి ఒక్కరికీ ఆయన ఉపన్యాసం చాలా నచ్చింది)

ఎం. సురేశన్

Anand: So I missed a good speech. My wife was ill and I had to take her to doctor, otherwise I would have attended the meeting too (అయితే నేను మంచి ఉపాన్యాసాన్ని కోల్పోయానన్నమాట. నా భార్య జబ్బుతో ఉండింది. ఆమెను డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాల్సి వచ్చింది. లేదంటే సమావేశానికి వచ్చుండేవాడినే).

Sankar: In the beginning the participants were a bit reluctant to listen to the chairman, but as he spoke on most of them listened with rapt attention. They did warm up to his speech and him especially. . He complemented everyone on the good work they have turned out (ప్రారంభంలో ఆయన ఉపన్యాసం వినడానికి వచ్చినవారందరూ కొంత అయిష్టంగా ఉన్నారు. కానీ వాళ్లందరూ ఆయన మాట్లాడటం మొదలుపెట్టే సరికి ఉపన్యాసాన్ని చాలా శ్రద్ధగా విన్నారు. ఆయన ముఖ్యంగా మన వాళ్ల పనిని చాలా మెచ్చుకున్నారు).

Anand: How I wish I were there! (నేను కూడా అక్కడ ఉంటే బాగుండేది కదా)

Now let us discuss the phrasal verbs from the conversation:

1. Fill me in – the original form: Fill somebody in = give all the information (సమాచారమంతా చెప్పడం).

Sudhakar: Amrith is always reserved. He does not give the complete information about anything. That is ridiculous (అమృత్ ఎప్పుడూ ముభావంగా ఉంటాడు. దేన్ని గురించి పూర్తి సమాచారం ఇవ్వడు. ఇది చాలా అపహ్యాసం).

Jayanth: He is always like that. He feels too lazy to fill us in with all the details (వాడెప్పుడూ అంతే. మరీ సోమరితనంగా ఉంటాడు, మనకు సమాచారం ఇచ్చేందుకు).

2. Warm up = Start listening to someone, though in the beginning we are unwilling to listen (ప్రారంభంలో ఇష్టం లేకపోయినా తరువాత ఆసక్తితో వినడం).

Ravi: The audience were at first unwilling to listen to him, but as he spoke on, they gave a patient ear to him (శ్రోతలు మొదట ఆయన ప్రసంగాన్ని వినేందుకు అయిష్టంగా ఉన్నా, ఆయన మాట్లాడటం మొదలుపెట్టాక, ఆయన చెప్పేది చాలా శ్రద్ధగా విన్నారు).

Abdul: Yea, his speech grows more and more interesting, as he speaks on, and the listeners warm up to him (అవును. మాట్లాడటం మొదలుపెట్టాక ఆయన ఉపన్యాసం ఆసక్తికరంగా ఉంటుంది. శ్రోతలు కూడా ఇష్టంగా వింటారు).

ఈఈఈ డిప్లొమా తర్వాతేంటి?

Q: ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా రెండో సంవత్సరం చదువుతున్నాను. కోర్సు పూర్తి చేసుకున్నాక నాకున్న ఉద్యోగావకాశాలేవి? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? - *కార్తీక్ కర్రే*

జ: ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా చదివినవారికి ప్రైవేటు, ప్రభుత్వ రంగాలతోపాటు కంప్యూటర్ రంగంలోనూ విస్తృత అవకాశాలున్నాయి. రాష్ట్ర విద్యుత్ తయారీ, సరఫరా సంస్థల్లో వివిధ ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన బీహెచ్ఈఎల్, ఎన్‌టీపీసీ, సింగరేణి కాలరీస్, అణు, ఇంధన శాఖల్లోనూ ఉద్యోగావకాశాలున్నాయి. ప్రైవేటు ఎలక్ట్రికల్ సంస్థలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు తయారు చేసే సంస్థల్లోనూ, అపార్ట్‌మెంట్‌లను నిర్మించే పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలు, మునిసిపాలిటీలు, సిమెంట్, అల్యూమినియం కర్మాగారాలు, ప్రైవేటు విద్యుత్ ఉత్పాదక సంస్థల్లోనూ ఉపాధి అవకాశాలుంటాయి. విద్యుత్ రంగ పరికరాల తయారీ సంస్థల్లోనూ ఉద్యోగాల కోసం ప్రయత్నించవచ్చు. ఉద్యోగ ప్రకటనలను గమనిస్తూ దరఖాస్తు విధానం, ఎంపిక, పరీక్ష, ఇంటర్వ్యూ విధివిధానాలను తెలుసుకుని, అవగాహన ఏర్పరచుకుంటే మీరు కోరుకున్న ఉద్యోగాన్ని పొందవచ్చు.



న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ కోర్సులేవి?

ఎంబీఏ పూర్తిచేశాను. ప్రస్తుతం ఓ సంస్థలో మేనేజర్‌గా చేస్తున్నాను. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీపై కోర్సులు చేయాలని ఉంది. తెలుగు రాష్ట్రాల్లో అందించే సంస్థ లేవి? - *గౌరీమోహన్ పాణిగ్రాహి*

జ: తెలుగు రాష్ట్రాల్లో న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీపై కోర్సులు అందుబాటులో లేవు. మీరు మేనేజర్‌గా చేస్తున్నారు కాబట్టి, దూరవిద్య ద్వారా ఈ కోర్సును టెరీ యూనివర్సిటీ ద్వారా చేసే అవకాశముంది. కోర్స్ ఎరా, ఎడ్ఎక్స్ లాంటి సంస్థల ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు చేయవచ్చు.

ప్రస్తుతానికి ఈ అంశాన్ని ఎంటెక్ స్థాయిలో ఒకటి/ రెండు సబ్జెక్టులుగానే బోధిస్తున్నారు కానీ ప్రత్యేకించి ఒక కోర్సుగా అందుబాటులోకి రాలేదు. దీనిని ఒక కోర్సులా కాకుండా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీకి సంబంధించిన 14 రకాల శిక్షణ సంస్థలో స్వల్పకాలిక శిక్షణ పొందవచ్చు. పూర్తి వివరాలకు టెరీ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీస్ వెబ్‌సైట్లను సందర్శించవచ్చు.

- ప్రొ. బి. రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ఏపీ పశుసంవర్ధక శాఖలో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ- బ్యాక్‌లాగ్ వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీచేసింది. **పోస్టు-ఖాళీలు:** వెటరినరీ అసిస్టెంట్ సర్జన్- 78(ఎస్సీ- 25; ఎస్టీ- 53) **అర్హత:** వెటరినరీ సైన్స్, యానిమల్ హస్బెండ్రీలో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **వయసు:** 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. **దరఖాస్తు:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్.

చివరి తేదీ: 31.05.2018.

వెబ్‌సైట్: http://ahd.aponline.gov.in/

ఎంఎస్‌టీసీ లిమిటెడ్‌లో అసిస్టెంట్ మేనేజర్లు

కోల్‌కతాలోని ఎంఎస్‌టీసీ లిమిటెడ్‌లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు. **పోస్టు-ఖాళీలు:** అసిస్టెంట్ మేనేజర్(సిస్టమ్స్- జావా, నెట్‌వర్కింగ్, డాట్‌నెట్)- 08, మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఆపరేషన్స్, హెచ్ఆర్/ అడ్మినిస్ట్రేషన్, ఎఫ్ & ఏ)- 14 **అర్హత:** ఏఎం పోస్టులకు బీఈ/ బీటెక్ లేదా ఎంబీఏతో పాటు రెండేళ్ల పని అనుభవం, ఎంటీ పోస్టులకు బీఎస్సీతోపాటు ఎంబీఏ/ డిప్లొమా, సీఏ/ ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణత. **ఎంపిక:** రాతపరీక్ష, బృందచర్చలు, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 27.05.2018.

వెబ్‌సైట్: www.mstcindia.co.in

పవర్‌గ్రిడ్‌లో ఇంజినీర్లు

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్- టెలీకాం విభాగంలో ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు. **పోస్టు-ఖాళీలు:** ఇంజినీర్ (టెలీకాం ఫంక్షన్స్)- 10 **అర్హత:** బీఈ/ బీటెక్/ బీఎస్సీ ఇంజినీరింగ్ (ఎలక్ట్రానిక్స్ & టెలీకమ్యూనికేషన్స్), మూడేళ్ల పని అనుభవం. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31.05.2018.

వెబ్‌సైట్: www.powergridindia.com

ఆర్ఎస్‌టీవీ, న్యూఢిల్లీ

పార్లమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలోని రాజ్యసభ టెలివిజన్(ఆర్ఎస్‌టీవీ)లో పలు ఖాళీల భర్తీకి దరఖాస్తులు. **పోస్టు-ఖాళీలు:** ఎగ్జిక్యూటివ్ ఎడిటర్/ ప్రొడ్యూసర్, సీనియర్ యాంకర్, కన్సల్టెంట్, వెబ్ డెవలపర్, ప్రొడ్యూసర్, అసిస్టెంట్ ప్రొడ్యూసర్, రిపోర్టర్ తదితరాలు. **ఖాళీలు:** 43. **అర్హతలు:** మెట్రిక్, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం తప్పనిసరి. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 21.05.2018.

వెబ్‌సైట్: http://rstv.nic.in/

ఇండోర్ ఐఐటీలో ఫ్యాకల్టీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇండోర్‌లో ఫ్యాకల్టీ ఖాళీల భర్తీకి దరఖాస్తులు. **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్. **విభాగాలు:** ఆస్ట్రోనమీ, బయోసైన్సెస్ & బయోమెడికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జీ & మెటీరియల్స్ సైన్స్, కెమిస్ట్రీ తదితరాలు. **అర్హతలు:** మొదటి శ్రేణిలో పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు బోధన/ పరిశోధనానుభవం తప్పనిసరి. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 31.05.2018. **వెబ్‌సైట్:** http://iiti.ac.in/

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఎస్వీవీయూలో టీచింగ్ ఫ్యాకల్టీ

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని పశువైద్య విజ్ఞాన కళాశాల(ప్రొద్దుటూరు)లో ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్ ఫ్యాకల్టీ. **పోస్టు-ఖాళీలు:** టీచింగ్ ఫ్యాకల్టీ- 06 **విభాగాలు:** లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ టెక్నాలజీ, వెటరినరీ ఫార్మకాలజీ & టాక్సికాలజీ, వెటరినరీ మెడిసిన్, వెటరినరీ గైనకాలజీ & ఓబ్స్టేట్రిక్స్, లైవ్‌స్టాక్ ఫార్మ్ కాంప్లెక్స్, వెటరినరీ పబ్లిక్ హెల్త్. **అర్హత:** ఎంవీఎస్సీ/ పీహెచ్‌డీ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేదీ:** 14.05.2018. **వేదిక:** కాలేజ్ ఆఫ్ వెటరినరీ సైన్స్, ప్రొద్దుటూరు. **వెబ్‌సైట్:** www.svvu.edu.in

సమీర్‌లో రిసెర్చ్ సైంటిస్టులు

చెన్నైలోని సమీర్- సెంటర్ ఫర్ ఎలక్ట్రోమాగ్నెటిక్స్‌లో ఒప్పంద ప్రాతిపదికన పలు ఖాళీలు. **పోస్టు-ఖాళీలు:** సీనియర్ రిసెర్చ్ సైంటిస్ట్- 01, రిసెర్చ్ సైంటిస్ట్- 07, ప్రాజెక్ట్ అసిస్టెంట్- 02, ప్రాజెక్ట్ టెక్నీషియన్- 02. **అర్హత:** ఐటీఐ, డిప్లొమా, బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేదీలు:** మే 19, 25, 26. **వేదిక:** సమీర్- సీఈఎం, సీఐటీ క్యాంపస్, తారామణి, చెన్నై. **వెబ్‌సైట్:** http://cem.sameer.gov.in/

ప్రవేశాలు

రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం

తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో 2018-19 విద్యా సంవత్సరానికిగానూ పలు కోర్సుల్లో ప్రవేశాలు. **రెగ్యులర్ ప్రోగ్రాం:** యూజీ, పీజీ, రిసెర్చ్ కోర్సులు. **ఈవినింగ్, పార్ట్‌టైం ప్రోగ్రాం:** పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్, కెరియర్ ఓరియెంటెడ్, ఆన్‌లైన్ కోర్సులు. **దరఖాస్తు:** ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 06.06.2018. **వెబ్‌సైట్:** http://rsvidyapeetha.ac.in/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం **www.eenadupratibha.net** చూడవచ్చు.